క్లుప్తంగా

మాలల మద్దతు కాంగ్రెస్‌కే..



నిజామాబాద్‌నాగారం: మాలలందరూ కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నట్లు మాల సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంగరి ప్రదీప్ తెలిపారు. పదేళ్లుగా బీఆర్ఎస్ దళితులను మోసం చేస్తూనే ఉందని, కాంగ్రెస్ పార్టీ దళితుల అభివృద్ధి, సంక్షేమం, సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి, అమలుచేసినందుకు ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపిస్తామన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మాలలంతా మద్దతు తెలిపి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగ సామాజిక వర్గాన్ని గత దశాబ్ద కాలంగా మభ్యపెట్టిందన్నారు. ఎన్నికల్లో మళ్లీ లబ్ధి పొందేందుకు మాదిగల ఓట్లను గంపగుత్తగా వేసుకునేందుకు వర్గీకరణపై కమిటీ వేస్తామని కుట్ర పన్నుతోందన్నారు. నాయకులు గోపు ప్రభాకర్, నాంది వినయ్, బత్తుల కిష్టయ్య, అబ్బీ ప్రగతి కుమార్, కిరణ్ అనుపాల్, శ్రీనివాస్, రాజేష్, వినోద్, రాజు, ప్రమోద్, రఘు, వెంకట్, ప్రభాకర్ పాల్గొన్నారు.

'రాజ్యాంగం'పై అవగాహన ఉండాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని రిటైర్డ్ హెడ్‌మాస్టర్ నర్ర రామారావు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పేర్కొన్నారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్, కంజర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో శనివారం విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు రామ్మోహన్ రావు, కొయ్యాడి నర్సింహులు, ప్రిన్సిపాల్ మాధవీలత, హెడ్ మాస్టర్ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ ఖైసర్‌ను రాష్ట్ర క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్‌గా నియమిస్తూ శనివారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్, మానాల మోహన్‌రెడ్డి, తాహెర్‌బిన్‌హందాన్, గడుగు గంగాధర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బాడ్సి శేఖర్‌కు ఖైసర్ కృతజ్ఞతలు తెలిపారు.

పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



ఖలీల్‌వాడి: నగరంలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో శనివారం న్యూట్రిషన్(పౌష్టికాహారం)పై సదస్సు, ఎగ్జిబిషన్ నిర్వహించారు. జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మారయ్యగౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ రమణకుమార్ పాల్గొని, మాట్లాడారు. నిత్యజీవితంలో అవసరమయ్యే విటమిన్లు, ప్రోటీన్లు, కార్బొహైడ్రేడ్లు, ఖనిజ లవణాలు అవి చేసే విధుల గురించి విద్యార్థులకు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్‌కుమార్, హరిసన్, అధ్యాపకులు బృందం రాజు, సతీష్, పద్మ, రాధిక, స్వప్న, మురళీకృష్ణ, దేవయ్య, శ్రావణ్, పద్మరాణి, మారుతి, గోదావరి పాల్గొన్నారు.

బీజేపీతోనే పేదలకు మేలు



సిరికొండ: బీజేపీ పాలనతోనే పేదలకు మేలు జరుగుతుందని పార్టీ మధ్యప్రదేశ్ ఎమ్మెల్యే ముఖేష్ చౌదరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ బీజేపీ అధికారంలోకి రాగానే వరికి క్వింటాలుకు రూ.3100 చెల్లిస్తామన్నారు. నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, బాబురావు, సాయాగౌడ్, రామస్వామి, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ
- నగరంలో జోరుగా ఎన్నికల ప్రచారం



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ



ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ

ఖలీల్‌వాడి: పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రాగానే పేదలను ఆదుకుంటామని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని ఆదర్శనగర్, హనుమాన్ టెంపుల్ వద్ద ఆయన శనివారం పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే నెహ్రూ పార్క్ నుంచి అర్సపల్లి వరకు కూడా పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా షబ్బీర్‌అలీ కాలనీవాసులను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీ సమస్యల్ని తీరుస్తానని హామీ ఇస్తూ చేతు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తే ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు మాత్రమే ఎలా అభివృద్ధి చెందారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బీఆర్ఎస్ అంటేనే బందిపోట్లు రౌడీల సమూహం, మళ్లీ వాళ్లు గెలిస్తే దోపిడీ తప్ప అభివృద్ధి జరగదన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత వారి కుటుంబం మొత్తం వచ్చి ప్రచారం చేసిన షబ్బీర్ అలీ గెలుపును అడ్డుకోలేరని తెలిపారు. బీజేపీ అబద్ధాలు చెబుతూ ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెబుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రజలకు అందిస్తామని స్పష్టం చేశారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముదిరాజ్ కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పార్టీ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో శనివారం ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 లక్షల ముదిరాజ్‌లు ఉన్నా, అధికార బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వలేదన్నారు. ముదిరాజ్‌లను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడించడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులందరికీ పింఛన్లు అందిస్తాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



ఖిల్లా డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి



పుప్పాలపల్లిలో బాణం ఎక్కు పెడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

జక్రాన్‌పల్లి/ఇందల్వాయి/డిచ్‌పల్లి: బీడీ కార్మికులకు సీఎం కేసీఆర్ కట్ ఆఫ్ డేట్ ఎత్తివేసారని, కొత్త ప్రభుత్వంలో ప్రతి ఒక్క బీడీ కార్మికురాలికి పింఛన్ అందిస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని పుప్పాలపల్లి, గన్యాతండా, మాదాపూర్, బాలానగర్, సికింద్రాపూర్, కేశ్‌పల్లి, డిచ్‌పల్లి మండలంలోని నక్కలగుట్టతండా, నడిమితండా, గొల్లమాట్‌తండా, ఖిల్లా డిచ్‌పల్లి, ఇందల్వాయి గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బాజిరెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు 21ప్యాకేజీలో భాగంగా ఈ ప్రాంత రైతులు భూములు కోల్పోకుండా ఉండేందుకు పైప్‌లైన్ కోసం సీఎం కేసీఆర్ రూ. 2,600 కోట్లు కేటాయించారన్నారు. మరో ఆరు నెలల్లో ఈ ప్రాంత భూములను కాళేశ్వరం నీటితో సస్యశ్యామలం చేస్తామన్నారు. పింఛన్లను దశలవారీగా రూ. 5000 వరకు పెంచుతామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామన్నారు. రైతుబంధు పథకం ద్వారా ఒక్కో రైతుకు ఎకరానికి రూ.15000 అందజేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మూడు పంటల బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా.. లేక మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ కావాలో.. ప్రజలే తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మవద్దని కోరారు. బీఆర్ఎస్ రూరల్ ఇన్‌చార్జి వీజీగౌడ్, ఎంపీపీ విమల, జెడ్పీటీసీలు తనుజారెడ్డి, సర్పంచులు పోసాని, నూర్‌సింగ్, లింగన్న, నిహారిక, గంగమణి, మహేశ్వర్, గడ్డం రాధకిష్టారెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మి, మున్నూరు గంగాధర్, నాయకులు చింత శ్రీనివాస్‌రెడ్డి, గజవాడ జైపాల్, దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, మహేందర్‌రెడ్డి, కృష్ణ, సాయిలు, పద్మారావు, నర్సయ్య, రాములు, ప్రతాప్‌రెడ్డి, నయీం, మోహన్‌రెడ్డి, అంబర్‌సింగ్, జగదీష్, గిరి, రవీందర్, భోజన్న, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి, బాలకిషన్, మైదం రాజన్న పాల్గొన్నారు.

పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం

- నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



చంద్రాయన్‌పల్లిలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ఇందల్వాయి: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పోడు భూముల సమస్యలు, పట్టా బుక్‌ల సమ్యలను పరిష్కరిస్తామని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని చంద్రాయన్‌పల్లి, గన్నారం, రుప్లనాయక్ తండా, సిర్నాపల్లి గ్రామాలతో పాటు పలు తండాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లుగా రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం, రూరల్‌లో బాజిరెడ్డి కుటుంబం తప్ప బాగుపడ్డది ఎవరు లేరని విమర్శించారు. సంక్షేమ పథకాల్లో ప్రజాప్రతినిధులు కమీషన్ తీసుకోవడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ఎలాంటి నిబంధనలు లేకుండా అన్ని సంక్షేమ పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకుల అబద్ధపు హామీలను ప్రజలు ఇకపై నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీకి ఈసారి అధికారం ఇవ్వాలని కోరారు. కేకే తండా సర్పంచ్ రాములు నాయక్‌తో పాటు, నల్లవెల్లి గ్రామానికి చెందిన గురడిరెడ్డి యూత్ సభ్యులు భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు నవీన్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, సీనియర్ నాయకులు కర్నం మోహన్, వెంకట్ రెడ్డి, సుధాకర్, గుట్ట గంగాధర్, కంచెట్టి గంగాధర్, ఆశిష్, వడ్డె రాజు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

ధర్పల్లి/సిరికొండ: ధర్పల్లి, సిరికొండ మండలాల్లో శనివారం వివిధ పార్టీల నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్పల్లిలో రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి సతీమణి వినోద ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. చేతు గుర్తుకు ఓటు వేసి భూపతిరెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. నాయకులు ఆర్మూర్ బాలరాజ్, విద్యాసాగర్, వెంకటరామిరెడ్డి, సుభాష్ పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌ను మరో మారు గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి, నారాయణ, గంగారెడ్డి, శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజన్న పాల్గొన్నారు.





ధర్పల్లిలో ప్రచారం చేస్తున్న భూపతిరెడ్డి భార్య వినోద.. గడ్కోల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

దినకర్ మహారాజ్ పాదుకల ప్రతిష్ఠాపన

నిజామాబాద్ సిటీ: సారంగపూర్ హనుమాన్ మందిరంలో శనివారం బడా రాంమందిర్ మఠల్ ఉత్తర అధికారి స్వర్గీయ దినాకర్ మహారాజ్ వస్త్రాల సమాధి, మహారాజ్ పాదుకల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. బడా రాంమందిర్ మఠం, సారంగపూర్ హనుమాన్ మఠం ట్రస్ట్, పరిరక్షణ కమిటి ప్రతినిధులు కుర్ర జితేందర్ బాబు, బినోల పంతులు శాస్త్రీ, శశి మహారాజ్, రొట్టె రఘునాథ్ శర్మ, రమేష్ సింగ్ చౌహాన్, హిమబిందు, రమేష్, ప్రకాష్‌రావు, దేశ్‌ముఖ్, అంబదాస్, కిషన్, కోట్బార్ శివ, లక్ష్మణ్ రావు, వంశీ, రవి, దిగంబర్, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

సిరికొండ: ఇటీవల చెన్నైలో ఇండియన్ నేషనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో సిరికొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాల విద్యార్థి అనుదీప్‌గౌడ్ పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి, బంగారు పతకం సాధించాడని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. విద్యార్థిని శనివారం ప్రిన్సిపాల్, పీడీ కిషన్, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు భద్రతపై విద్యార్థుల ర్యాలీ



ఖలీల్‌వాడి/నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్‌నగర్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాల, పాంగ్రశివారులో గల శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థులు ప్రజలకు ప్రయాణంలో హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను వివరిస్తు వాటిని ధరించాలని పుష్పాలను అందించి అవగాహన కల్పించారు. జీఎం నాగేంద్ర, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ రామకృష్ణ, కోఆర్డినేటర్ నరేందర్, డీన్ క్రాంతి, సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో శనివారం స్కూల్ కెప్టెన్, క్లాస్ కెప్టెన్లు పదవీ బాధ్యతలను స్వీకరించారు. బీఆర్ అంబేడ్కర్ రాంజీ పార్టీ నుంచి మలావత్ హృషికేష్ స్కూల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సుంకం, డైరెక్టర్ స్వాతి, కరస్పాండెంట్ హరీ ష్, ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల కల నెరవేర్చిన పీఎం మోదీ



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

డిచ్‌పల్లి: తన 30 ఏళ్ల పోరాట ఫలితంగా ప్రధాని నరేంద్రమోదీ మాదిగ జాతి కల (ఎస్సీ వర్గీకరణ) నెరవేర్చారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ సమాజంలో ఎస్సీ వర్గీకరణ నా మాదిగ జాతికి అంకితమన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మాదిగ సమాజమే కాకుండా బడుగు, బలహీన వర్గాలు, బీసీ వర్గాలకు చెందిన మహిళలు, యువత, రైతన్నలు రూరల్ బీజేపీ అభ్యర్థి దినేష్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, పార్టీ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, వైస్ ఎంపీపీ కులాచారి శ్యాంరావు, వెంకటరమణ, తిరుపతిరెడ్డి, మేక బాగారెడ్డి, రవిగౌడ్, చంద్రకాంత్, శ్రీనివాస్‌గౌడ్, పానుగంటి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

బిగాలను మరోసారి ఆశీర్వదించండి

- అభివృద్ధితో పాటు అండగా ఉంటాం
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



కేటీఆర్ రోడ్ షోకు హాజరైన ప్రజలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో అభివృద్ధితో పాటు ఎళ్లవేళాల ప్రజలకు అందుబాటులో అండగా ఉండే బిగాల గణేశ్‌గుప్తాను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని మంత్రి కేటీఆర్ ప్రజలను కోరారు. నగరంలో శనివారం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే బిగాలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ నిజామాబాద్ గల్లీలో ఎప్పుడైనా కనిపించాడా? కామారెడ్డిలో చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుందన్నారు. నగరంలో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన బిగాలకు అండగా ఉండాలన్నారు. 2014 వరకు నిజామాబాద్ నగరం ఎలా ఉండేదో మీకు తెలుసని, గత 9 సంవత్సరాలలో బిగాల చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందు ఉందన్నారు. తెలంగాణలో ఎక్కడ లేనివిధంగా అద్భుతంగా ట్యాంక్‌బండ్ నిర్మించారన్నారు. మన సార్ కేసీఆర్, మన గుర్తు కారు గుర్తు అని, మరోసారి మీరు కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, మేయర్ నీతూకిరణ్, రెడ్కో మాజీ చైర్మన్ అలీం, మీర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, అబ్దుల్ కుద్దుస్, కరీముద్దీన్ కమల్, బబ్లూఖాన్, బబ్బు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట మీద నిలబడే పార్టీ బీజేపీ

- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



చాయ్ అమ్మి ప్రచారం చేస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: బీజేపీ అన్నివర్గాల సంక్షేమం కోసం మేనిఫెస్టోను రూపొందించిందని, ఇచ్చిన మాట మీద నిలబడుతుందని పార్టీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని 22వ డివిజన్ మహాలక్ష్మీనగర్‌లో శనివారం ధన్‌పాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు మహిళలు బోనాలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. స్థానిక కార్పొరేటర్ పంచరెడ్డి లావణ్య లింగం గజమాలతో సన్మానించారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ముఖ్యంగా నిరుద్యోగులను బీఆర్ఎస్ నిండా ముంచిందన్నారు. దళిత ముఖ్యమంత్రి అని మోసం చేసిందని, పదేళ్లలో ఏ ఒక్కరికీ రేషన్‌కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఇందూరు నగరం సుభిక్షంగా ఉండాలంటే కాషాయ జెండా అవసరమని, బీజేపీతోనే ప్రజలకు రక్షణ అని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని, ఏ డివిజన్‌కు వెళ్లినా బ్రహ్మరథం పలుకుతున్నారన్నారు. తాను ట్రస్ట్ ద్వారా చేసిన సేవలను ప్రజలు గుర్తు చేస్తూ అండగా ఉంటామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. వారందరి ఆశీర్వాదంతో ఈసారి అర్బన్‌లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రచారంలో భాగంలో ఓ చాయ్ దుకాణంలో ధన్‌పాల్ చాయ్ చేసి, విక్రయిస్తూ ప్రచారం నిర్వహించారు. బీజేపీ నేతలు, ఎమ్మార్పీఎస్ నాయకులు కనక ప్రమోద్, కన్వీనర్ పంచరెడ్డి లింగం, ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, కుమార్, శివప్రసాద్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



నగరంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా, బీజేపీ నాయకులు

కేజీబీవీలో మాక్ పోలింగ్

మోపాల్: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థులకు పోలింగ్‌పై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు, ఓటు వేసే విధానం, ఓటు ప్రాముఖ్యత, తదితర అంశాలపై ఎస్‌వో శ్రీవేణి వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	57,535		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	50	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఆదికే శవ(తెలుగు)-10.40,1.35, 7.25,10.30 సౌండ్ పార్టీ(తెలుగు)-4.30
స్క్రీన్-3	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.35, 4.25,7.40,10.25 మంగళవారం(తెలుగు)-1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.30 కోడా కోలా(తెలుగు)-1.30 ఆదికేశవ(తెలుగు)- 4.10,10.25 టైగర్-3(హిందీ)-7.00
స్క్రీన్-2	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.00, 1.00,7.10,10.10 మంగళవారం(తెలుగు)-4.00
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-12.25,3.50 పర్ఫ్యూమ్(తెలుగు)-7.15 మంగళవారం(తెలుగు)-10.10
స్క్రీన్-4	సౌండ్ పార్టీ(తెలుగు)-1.45 మాధవే మధుసూదనా(తెలుగు)-4.30 నెపోలియన్(ఇంగ్లీష్)-9.50
దేవి	ఆదికేశవ(తెలుగు)
నటరాజ్	కోట బొమ్మాళి పీఎస్(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)